క్లుప్తంగా

దరఖాస్తు గడువు పెంపు

జగిత్యాలటౌన్: విదేశాల్లో ఉన్నత విద్య అభ్య సించేందుకు షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం స్కాల ర్‌షిప్ దరఖాస్తు గడువును ఈనెల 29వరకు పెంచినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

జగిత్యాల: నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ డీడీయూ అండ్ జీకేవై ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నిర్మాణ రంగంలో వివిధ కోర్సుల్లో మూడు నెలల శిక్షణకు దరఖాస్తు చేసు కోవాలని న్యాక్ సహాయ సంచాలకులు రమేశ్ తెలిపారు. ప్లంబింగ్, వెల్డింగ్, ఎలక్ట్రీషియన్, ల్యాండ్ సర్వేయర్, సూపర్‌వైజర్, స్ట్రక్చర్స్‌లో శిక్షణ ఉంటుందని, ఉచిత వసతి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 19లోపు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 99633 53830 సంప్రదించాలని కోరారు.

ఉపకార వేతనాలకు..

జగిత్యాల: బీడీ కార్మికుల పిల్లలు ఉపకార వేత నాలకు దరఖాస్తు చేసుకోవాలని బీడీ వర్కర్స్ వెల్ఫేర్ డిస్పెన్సరీ వైద్యాధికారి శ్రీకాంత్ అన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న కార్మికుల పిల్లలు ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకోవాలని, ఈనెల 31 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని, వివరాల కోసం హెల్ప్ డెస్క్ 0120-6619540 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

హాజరు శాతం పెంచేందుకు అధ్యాపకుల చర్యలు



విద్యార్థి నుంచి హామీ పత్రం తీసుకుంటున్న అధ్యాపకులు

ధర్మపురి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరుశాతం పెంచడంపై అధ్యాప కులు దృష్టిసారించారు. కళాశాలకు రెగ్యులర్‌గా రాని విద్యార్థులపై ప్రిన్సిపాల్ శైలజ ఆధ్వ ర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆరెపెల్లిలో కళాశాలకు రానటువంటి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రుల సమక్షంలో వారికి కౌన్సెలింగ్ నిర్వహించి కళాశాలకు వచ్చేలా చర్యలు చేప ట్టారు. అధ్యాపకులు రామయ్య, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



న్యాయవాదుల మద్దతు కోరుతున్న నరేందర్‌రెడ్డి

మెట్‌పల్లి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి కోరారు. పట్టణంలో న్యాయవాదులతో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో 1.97లక్షల మంది ఓటర్లుగా నమోదు చేసుకుంటే, వీరిలో కేవలం 1.07లక్షల మంది మాత్రమే ఓటును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తయిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడమే కాకుండా ఎన్నికల్లో ఓటును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆర్ఎంవోకు కేజీఆర్ స్కూల్ విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న గంగారెడ్డి తదితరులు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని కేజీఆర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి రీజినల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ (ఆర్ఎంవో)కు అర్హత సాధించాడు. 8వ తరగతి చదువుతున్న కందుకూరి తపస్వి సెప్టెంబర్‌లో నిర్వహించిన ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైర్ మ్యాథమెటిక్స్ పరీక్షలో అత్యంత ప్రతిభకనబర్చాడు. ఈ సందర్భంగా విద్యార్థి తపస్విని చైర్మన్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సనత్ అభినందించారు.

విద్యాప్రమాణాలు పెంచాలి

ఇబ్రహీంపట్నం: కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాలు పెంచాలని ఎంఈవో మధు కోరారు. మండలంలోని వివిధ పాఠశాలలకు 41 మంది కొత్త ఉపాధ్యాయులు రాగా, వారికి బుధవారం జాయినింగ్ రిపోర్టులు అందజేశారు. ఎంఐఎస్ కార్తీక్, కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగాలం.. దళారుల పరం

- సోయాబిన్ పంట అమ్మేందుకు రైతుల తిప్పలు
- కొనుగోలు కేంద్రం లేక వ్యాపారులను ఆశ్రయిస్తున్న వైనం
- మార్క్‌ఫెడ్ ద్వారా కేంద్రం ప్రారంభించాలని డిమాండ్



ఇబ్రహీంపట్నంలో సోయాబిన్ పంటను ఆరబోసిన రైతులు

ఇబ్రహీంపట్నం: ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలు లేక దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇబ్రహీంపట్నం మండలంలో సోయాబిన్ పంట కొనుగోలుకు మార్క్‌ఫెడ్ ద్వారా కేంద్రం ప్రారంభించకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. మండల పరిధిలో ఈ వానాకాలంలో సుమారు 450 ఎకరాల్లో సోయాబిన్ పంటను సాగు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి తీశారు. చేతికి వచ్చిన పంటను తేమశాతం వచ్చేందుకు ఆరబెడుతున్నారు. అప్పుడప్పుడు మబ్బులు కమ్మి అకాలవర్షాలు పడటంతో పంటను కాపాడుకునేందుకు తంటాలుపడుతున్నారు.

నూటికి రూ.2 చొప్పున కట్..

చేతికి వచ్చిన సోయాబిన్ పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. సోయాబిన్ క్వింటాల్‌కు ప్రభుత్వ మద్దతు ధర రూ.4,892 ఉండగా, ఇదే అదనుగా భావించి దళారులు రూ.4వేల నుంచి, రూ.4,200 వరకు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన పంట డబ్బులు ఇచ్చేందుకు గాను రైతులకు నూటికి రూ.2 చొప్పున వడ్డీ కట్ చేసుకొని ఇస్తూ మోసం చేస్తున్నారు. కాగా మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ యార్డులో సోయాబిన్ కొనుగోలు చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు రైతులు విన్నవించినా స్పందించడం లేదని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

వారంరోజుల్లో ప్రారంభిస్తాం

ఉన్నతాధికారులకు విషయం తెలిపి వారి ఆదేశాల మేరకు వారం రోజుల్లో మార్క్‌ఫెడ్ ద్వారా సోయాబిన్ కొనుగోళ్లు ప్రారంభిస్తాం. దళారులకు పంట అమ్ముకొని రైతులు మోసపోవద్దు.

– హబీబ్ మార్క్‌ఫెడ్ డీఎం, జగిత్యాల

దళారులకు అమ్ముకుంటున్నాం



కొనుగోలు కేంద్రం లేక కష్టపడి పండించిన సోయాబిన్ పంటను దళారులకు తక్కువ రేటుకు అమ్ముకుంటున్నం. రెండున్నర ఎకరాల్లో పంట వేశా. సుమారు 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

– బద్దం రాజేశ్వర్ రెడ్డి, రైతు, ఇబ్రహీంపట్నం

మార్క్‌ఫెడ్ ద్వారా కొనాలి



ఇబ్రహీంపట్నం మండలంలో వందలాది ఎకరాల్లో సోయాబిన్ పంటను పండించారు. ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం ప్రారంభించి రైతులను ఆదుకోవాలి.

– ఎలేటి చిన్నారెడ్డి, రైతు, ఇబ్రహీంపట్నం

అభివృద్ధి పనులపై అసత్య ప్రచారం తగదు



ప్రొసీడింగ్ కాపీ చూపుతున్న నాయకులు

మెట్‌పల్లి: కోరుట్ల నియోజకవర్గంలో పలు చోట్ల వంతెనల నిర్మాణం కోసం మంజూరైన నిధులపై ఎమ్మెల్యే సంజయ్ అసత్య ప్రచారం చేయడం సరికాదని కాంగ్రెస్ పట్టణ, మండలాధ్యక్షులు జెట్టి లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు చొరవతో మంత్రి సీతక్క వంతెనల నిర్మాణం కోసం రూ.14.30కోట్లు మంజూరు చేస్తే, వాటిని తాను మంజూరు చేయించినట్లుగా ఎమ్మెల్యే ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యాసాగర్‌రావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కేవలం వారికి అనుకూలమైన పనులు మాత్రమే చేశారని, కానీ నర్సింగరావు ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకరించాలన్నారు. సమావేశంలో కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మార్గం గంగాధర్, నాయకులు ఉల్లెందుల రమేశ్, జనార్దన్, అశోక్ ఉన్నారు.

మద్యం తాగి రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు



మాట్లాడుతున్న సీఐ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: మద్యం తాగి రోడ్లపై విచ్చలవిడిగా తిరిగితే కఠిన చర్యలు తప్పవని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గంజాయిని అరికట్టాలని, ఎవరైనా గంజాయి రవాణా చేసినా, సేవించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. చిన్న పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇవ్వద్దని, ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. మండలంలోని ప్రజలు దుర్గాదేవి నవరాత్రోత్సవాలు, దసరా వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

జగిత్యాల: విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని సెక్టోరియల్ అధికారి రాజేశ్ అన్నారు. బుధవారం మొదటిరోజు టీచర్స్ భవన్‌లో సమగ్ర శిక్ష జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కళోత్సవాలు జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన ఉంటే సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తారని, పిల్లలను ఆ దిశగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు. న్యాయ నిర్ణేతలుగా రాజేంద్రప్రసాద్, అనుపమ తదితరులు వ్యవహరించారు.

ట్రాన్స్‌కో ఏఈగా నవీన్



రాయికల్: రాయికల్ ట్రాన్స్‌కో ఏఈగా తుమ్మల నవీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన అర్జున్ మేడిపల్లికి బదిలీ అయ్యారు.

స్వాగతతోరణం ప్రారంభం



ప్రారంభిస్తున్న స్వామిజీ తదితరులు

ధర్మపురి: ధర్మపురిలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి కాలనీలో నిర్మించిన శ్రీరామాల యం స్వాగత తోరణంను బుధవారం శాంత ఆశ్ర మ ఆనంద ముకుందా స్వామీజీ ప్రారంభించారు. భక్తులు అందించిన రూ.6.50 లక్షలతో తోరణం నిర్మించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ రామన్న, డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగలక్ష్మి, సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ గీతాంజలి, కమిటీ అధ్యక్షుడు ముత్తినేని నారాయణ, గౌరవ అధ్యక్షుడు నాగభూషణం తదితరులున్నారు.

టీచరైన పూర్వ విద్యార్థి.. అభినందించిన ఎంఈవో



మమతను అభినందిస్తున్న ఎంఈవో

మల్యాల: మండలంలోని తక్కళ్లపల్లికి చెందిన బేతి మమత ఇటీవల టీచర్‌గా ఎంపికై పోతారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలిగా నియామకమైంది. ఈసందర్భంగా ఎంఈవో జయసింహారావు ఆమెను అభినందించారు. తాను తక్కళ్లపల్లిలో ఉపాధ్యాయుడిగా పని చేసినప్పుడు పూర్వ విద్యార్థిని అయిన మమత టీచర్‌గా ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను సన్మానించారు.

జిల్లాస్థాయి క్రీడాపోటీలకు అల్లీపూర్ విద్యార్థుల ఎంపిక

రాయికల్: మండలంలోని అల్లీపూర్ జెడ్పీ పాఠశాలకు చెందిన అనూష, శిరీష, శ్రీనిధి, శశిప్రియ, మనోజ్ జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పీడీ కృష్ణప్రసాద్ బుధవారం తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అభినందించారు.

పాడిరైతులకు బోనస్

రాయికల్ మండలం ఆలూరులో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో 90 మంది పాల ఉత్పత్తిదారులకు బుధవారం బోనస్ అందజేశారు. అధ్యక్షుడు మెక్కొండ రాంరెడ్డి, సూపర్‌వైజర్ భారతపు రాజేశ్, కార్యదర్శి లక్కం రాజేశ్, రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

మండలంలో డిగ్రీ పట్టా పొందినవారు, ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఓటరుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఖయ్యూం తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

రాయికల్ మండలం జగన్నాథపూర్‌లో మాజీ సర్పంచ్ సిడెం భీంరావుకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చొరవతో రూ.44 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా బుధవారం అందజేశారు.

ధర్మపురి: మండలంలోని ఆరెపెల్లిలో బుధవారం కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆస్పత్రుల్లో వైద్య చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ చొరవతో మంజూరైన చెక్కులను అందజేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్: పట్టణంలో 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ చెల్లించిన వారికి ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసుకునే అవకాశం కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ బుధవారం తెలిపారు. పట్టణవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు., ఎల్ఆర్ఎస్‌కు చెల్లించిన రశీదు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ జిరాక్స్ తీసుకువచ్చి మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సారంగాపూర్: బీర్‌పూర్ జెడ్పీ స్కూల్‌లో పలు సమస్యలతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని, వెంటనే పరిష్కరించాలని బీర్‌పూర్ యువచైతన్య యూత్ సభ్యులు అధికారులను కోరారు. బుధవారం పాఠశాలలోని మూత్రశాలలు, మరుగుదొడ్లు అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి ఎంఈవో నాగభూషణం, హెచ్ఎం నర్సింహమూర్తితో మాట్లాడారు. సమస్యలు సత్వరం పరిష్కరిస్తామని ఎంఈవో, హెచ్ఎం పేర్కొనట్లు తెలిపారు. యూత్ అధ్యక్షుడు కాల్వ హరీశ్, సభ్యులు పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం ధరూర్‌లో బుధవారం వానరం మృతిచెందింది. దీంతో గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది వానరం కళేబరాన్ని శ్మశానవాటికకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. సెక్రటరి అజయ్, కారోబార్ వంశీ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

కథలాపూర్: మండలంలోని చింతకుంటలో బుధవారం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా శిబిరం నిర్వహించారు. గ్రామంలోని పశువులకు టీకాలు వేశారు. పశువైద్యాధికారి దివ్యశ్రీ, గోపాలమిత్ర దశరథం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మూటపల్లిలో..

రాయికల్: మండలంలోని మూటపల్లిలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఎల్ఎస్ఏ అజమ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ

కథలాపూర్: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సెర్ప్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. మండలంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 12 కేంద్రాలు ఏర్పాటు చేశామని ఏపీఎం నరహరి తెలిపారు. రైతులు కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తే టోకెన్లు ఇవ్వాలని, తేమశాతం పరీక్షించాకే తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. వరి క్వింటాల్‌కు ప్రభుత్వ మద్దతు ధర రూ.2,320, సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 చెల్లిస్తుందన్నారు. సీసీలు అంజయ్య, విజయనిర్మల, అశోక్, రాజు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మేడిపల్లి: మండలంలోని కట్లకుంట జెడ్పీ స్కూల్‌లో 2001–02లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం పీఎస్ఆర్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశం, మహిమూద్, తిరుపతిరెడ్డి, అఖిల్, శ్రావణ్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



పెగడపల్లి: మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పర్మినెంట్ వైద్యాధికారిని నియమించాలని రైతులు కోరుతున్నారు. ఇక్కడ పర్మినెంట్ డాక్టర్ లేక పశువులకు సకాలంలో వైద్యం అందడం లేదని, ఇన్‌చార్జి డాక్టర్ ఉన్నా ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి ఉందని రైతులు పేర్కొంటున్నారు. వ్యవసాయ ఆధారిత మండలంలో పశువులు, గొర్రెలు, మేకల సంతతి కూడా అధికంగానే ఉంటుందని సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పర్మినెంట్ వైద్యాధికారిని నియమించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మనోహర్, జిల్లా పశువైద్యాధికారి , సెల్ నంబర్: 7337396423

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 9440061630, 9705346643

కన్నులపండువగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం



స్వామివారికి హారతి ఇస్తున్న భక్తులు

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్‌లో బుధవారం శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి గ్రామస్తులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా, అర్చకులు పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జవ్వాజి రేవతి, మాజీ సర్పంచ్ పోతు సింధూజ, అర్చకులు మాధవచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయాలి



కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

కోరుట్ల: బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్వహించే బీడీ కార్మిక సంఘ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణా బీడీ వర్కర్స్ ఫెడరేషన్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సి.ప్రభాకర్ స్మారక భవనంలో మాట్లాడారు. ఈ నెల 26న జిల్లాలోని మల్యాల మండల కేంద్రంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. సభకు సీపీఐ జాతీయ నేత చాడ వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత, ఉపాధ్యక్షుడు చెన్నా విశ్వనాథం, కార్యదర్శి మౌలానా తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలతో దాడులు చేస్తామనడం సరికాదు



మాట్లాడుతున్న బడే శ్రీనివాస్

జగిత్యాలటౌన్: మంత్రగాళ్లను చంపుతామంటూ హెచ్చరిక పోస్టర్లు వేయడం సరికాదని, మూఢనమ్మకాల ఊబిలో చిక్కుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాజోజి శ్రీనివాస్, బడే శ్రీనివాస్ యువతకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంటలో ప్రజల మంచి కోరే సంస్థ పేరిట మంత్రగాళ్లను చంపుతామంటూ హెచ్చరిస్తూ పోస్టర్లు అంటించడాన్ని ఖండించారు. భూతవైద్యం, మంత్రాల పేరుతో ఎవరైనా మోసగిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. మూఢనమ్మకం అంధ విశ్వాసమని, వాటి వలలో చిక్కుకోవద్దని విజ్ఞప్తి చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు తులసి ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న అశోక్‌కుమార్

జగిత్యాల: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం కార్యాలయంలో మాట్లాడారు. డీఏ, పీఆర్సీ సమస్యలు ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. దీపావళి పండుగ దృష్ట్యా పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో విజయ్, విశ్వనాథం, హన్మంతరెడ్డి, ప్రకాశ్, యాకూబ్, విఠల్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలి



సభ్యత్వ నమోదు చేయిస్తున్న విజయభాస్కర్

ఇబ్రహీంపట్నం: మండలంలోని ప్రతీ పాఠశాలకు పారిశుధ్య కార్మికులను నియమించాలని ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ విజయభాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెచ్ఎల్ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

శివాజీ యువజన సంఘం అధ్యక్షుడిగా సుదర్శన్‌రెడ్డి



రాయికల్: శివాజీ యువజన సంఘం రాయికల్ పట్టణ అధ్యక్షుడిగా కుర్మ సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి కుర్మ నారాయణరెడ్డి, కోశాధికారి పటేల్ గోపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా శంకర్



జగిత్యాల: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా జువ్వాజి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా శాఖను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సత్యంరావు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా ప్రేమ్ ఎన్నికయ్యారు.